epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

STV SAMAYAM

సంపుటి: 19 | సంచిక: 47 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 26 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 94483 13985/ 89789 80131

# జీహెచ్ఎంసీ పరిధి మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపల, బయట మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో..
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్, నవంబర్ 25:** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ

మిగతా 2 లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

సీఎం సమీక్ష సమావేశాలు ప్రారంభం

2




భారతీయ సాంస్కృతిక చైతన్యానికి

# సాక్షి అయోధ్య

రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి

- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ



**అయోధ్య:** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో

మిగతా 4 లో

## భారత్ శాంతినే కోరుకుంటుంది

దేశ భద్రత విషయంలో మాత్రం రాజీపడబోం

సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ బలిదాన దినోత్సవంలో మోడీ



3

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా



- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి



02

**హైదరాబాద్, నవంబర్ 25:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరా లు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నేటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.

మిగతా 2 లో



## మన నాగరికత భారతదేశానికి పునాది

మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం

అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్

2



## విలువైన భూములు హాంఫట్

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ

ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న రేవంత్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

## ఐబొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

- ఆయన భార్య ఎలాంటి సమాచారం ఇవ్వలేదు
- సీపీఎస్ అడిషనల్ సీపీ శ్రీనివాస్



2



4

## బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

- సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు

## ఢాకాకు హసీనా అప్పగింత

భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి



4



## ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

కాలుష్య కారక వాహనాలపై చర్యకు ఆదేశం

.. వివరాలు 4లో




## పని ఒత్తిడితో బీఎల్ఓల మృతి

సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు


నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం

# ఇక 29 జిల్లాలు

మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం ఆమోదం

- ఏపీలో మరో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆమోదం
- పోలవరం, మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా జిల్లాలు
- రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య
- 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటుకు నిర్ణయం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళ వారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.



మిగతా 5 లో



# మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# ఐబొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

## ఆయన భార్య ఎలాంటి సమాచరం ఇవ్వలేదు

## సీసీఎస్ అడిషనల్ సీపీ శ్రీనివాస్



**హైదరాబాద్, నవంబర్ 25:** ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. . 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరుల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు. సినిమా సమీక్షలకు కూడా ఐబొమ్మ సైట్ పేరు వాడుకుంటున్నారు. భవిష్యత్‌లో వెబ్-3 టెక్నాలజీ కూడా రాబోతుంది. వెబ్-3 టెక్నాలజీతో పైరసీ చేస్తే పట్టుకోవడం కష్టం' అని అన్నారు. కాగా, నిన్న(సోమవారం) సాయంత్రంతో ఐబొమ్మ రవి కస్టడీ ముగిసింది. చివరి రోజు కస్టడీలో అధికారులు 3 గంటల పాటు అతడ్ని విచారించారు. విచారణలో రవి నుంచి పోలీసులు ఎలాంటి సమాధానాలు రాబట్టలేకపోయారని తెలుస్తోంది.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం



**వేములవాడ, నవంబర్ 25:** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

# శాలిబండ అగ్నిప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు

**హైదరాబాద్, నవంబర్ 25:** శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు. రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు పల్టీ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు. ఎవరెస్ట్ ఫ్లీట్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో ఉబర్ డ్రైవర్‌గా ఉబర్ నడుపుతున్నట్లు వెల్లడించారు. చార్మినార్ దగ్గర ప్యాసింజర్స్‌ను డ్రాప్ చేశానని.. మరో పికప్ శాలిబండ సైడ్ పడిందని అందుకే అక్కడికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్ దగ్గర భారీ శబ్దం వచ్చిందని.. ఎలా వచ్చిందో తెలియదని.. వెంటనే తన కారు కూడా బోల్తా పడిందని డ్రైవర్ మణికంఠ పేర్కొన్నారు. అయితే.. ప్రమాదంపై డ్రైవర్ కొత్త అంశం చెప్పడంతో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం చోటు చేసుకుందా అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అసలు ప్రమాదంపై ఎలాంటి క్లారిటీ లేని పరిస్థితి. దీంతో అన్ని కోణాల్లోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

# జీహెచ్‌ఎంసీ పరిధి మరింత విస్తరణ

మొదటి పేజీ తరువాయి

జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్‌ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు.



ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంప్లాయీలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

## ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

**హైదరాబాద్, నవంబర్ 25:** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.



# ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక విషయాలు

## బర్హాన్ వని మృతికి ప్రతీకారంలో ఉమర్

**న్యూఢిల్లీ,నవంబర్25:** ఢిల్లీ బాంబు దాడి ఘటనలో ఉమర్ ఉన్ నబీ అనే డాక్టర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు అరెస్ట్ అయిన టెర్రరిస్టులను విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. 2016లో భద్రతా దళాల కాల్పుల్లో టెర్రరిస్ట్ బుర్హాన్ వని చనిపోయాడు. అతడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఉమర్ భావించినట్లు సమాచారం. అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడటానికి ఇది ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన టెర్రరిస్ట్ డాక్టర్ ముజమిల్ షకీల్.. ఉమర్‌కు 'ఎమిర్' అన్న బిరుదు ఇచ్చాడు. ఇక, అప్పటినుంచి ఉమర్ తనను తాను మిగిలిన టెర్రరిస్టులకు ఓ పరిపాలకుడిగా.. నాయకుడిగా.. యువరాజుగా చెప్పుకునే వాడని సమాచారం. పోలీసుల అదుపులో ఉన్న షాహీన్ సాయీద్ కూడా దర్యాప్తు అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముజమిల్ షకీల్ కూడా పోలీసుల అదుపులో ఉన్నాడు. ఉమర్‌కు తమ గ్రూపులో మంచి గౌరవం ఉందని, అతడి అనుభవం కూడా ఎక్కువేనని ముజమిల్ చెప్పినట్లు సమాచారం. ఉమర్‌తో పోల్చుకుంటే తాను ఓ సాధారణ కూలీలాంటి వాడినని ముజమిల్ చెప్పాడట. 'ఆపరేషన్ ఎమిర్' పేరుతోటే ఆత్మాహుతి దాడికి వ్యూహ రచన జరిగినట్లు ముజమిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. ముజమిల్ చెబుతున్న దాని ప్రకారం.. ఉమర్‌కు 9 భాషలు తెలుసు. టెర్రరిస్టుల గ్రూపులో అతడే తెలివైన వాడు. చనిపోయే వరకు తను మతం కోసమే ఇదంతా చేస్తున్నట్లు భావించేవాడు.

# ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

## కాలుష్య కారక వాహనాలపై చర్యకు ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబర్ 25:** దేశ రాజధానిలో కాలుష్య తీవ్రత దృష్ట్యా ప్రధానమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. నగరంలో కాలుష్యానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించింది. ఇదే సమయంలో విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు ముమ్మరం చేయాలని సూచించినట్లు తెలిసింది. దిల్లీలో వాయునాణ్యత మరింత క్షీణిస్తోన్న వేళ ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దిల్లీలో ఇంకా 37శాతం పాత వాహనాలు ఉన్న విషయాన్ని ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సబ్సిడీలతోపాటు ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పెట్రోల్, డీజిల్ వాహనాలను గణనీయంగా తగ్గించాలని ఆదేశించినట్లు సమాచారం.

# నూతన 'లేబర్ కోడ్'లను అమలు చేయవద్దు

## టీయూడబ్ల్యూజే రౌండ్ టేబుల్ తీర్మానం

**హైదరాబాద్, నవంబర్25:** కేంద్ర ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చిన నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ, కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతో పాటు ఇందిరాపార్క్ వద్ద 'కార్మికుల తలపెట్టనున్న నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అధ్యక్షుడు కే విరాహత్ అలీ అధ్యక్షతన బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులతో పాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండానే నూతన లేబర్ కోడ్‌లను అమలు చేయడం ఆశ్చర్యకరమన్నారు. నూతన లేబర్ కోడ్‌లపై ప్రధాన మీడియాలు చర్చలు పెట్టకపోవడం విడ్డూరమని, కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా బంది అయిపోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థ కూడా రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోవడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. జాతీయ మీడియాతో పాటు తెలుగు ప్రధాన పత్రికలు సైతం ప్రస్తుతం అమల్లోకి వచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులు, ఉద్యోగులకు కలిగే లాభ, నష్టాలను వివరించకపోవడం బాధకరమని చెప్పారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఏండి. యూసుఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే యూనియన్లను లేకుండా చేయడమే లక్ష్యంగా మోడి ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. టియుసిఐ నాయకుడు సూర్యం మాట్లాడుతూ నూతన లేబర్ చట్టాల ద్వారా గిగ్ వర్కర్లకు మేలు జరుగుతుందని ప్రధాని మోడి చెప్పడం హాస్యాస్పదమన్నారు. నూతన లేబర్ కోడ్‌లతో కలిగే నష్టాలను ప్రతి కార్మికుని వద్దకు చేరే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ మాట్లాడుతూ సత్యమేవ జయతే-శ్రమయేవ జయతే అని మోడి ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు శుష్క ప్రియులు- శూన్య హస్తాలు అనే సామేత చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టియుడబ్ల్యుజె ఉప ప్రధాన కార్యదర్శి కే.రాములు, రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, కార్యదర్శి బి. వెంకటేశం, ఐ.ఎఫ్.టి.యు నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చెక్‌డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

- గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు



**పెద్దపల్లి, నవంబర్ 25:** కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డిమల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేన న్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిందని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ. 8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ. 24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# నగరంలో విలువైన భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో పావులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్25 :** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# భారత్ శాంతినే కోరుకుంటుంది

**దేశ భద్రత విషయంలో మాత్రం రాజీపడబోం**

**సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ బలిదాన దినోత్సవంలో మోడీ**






**కురుక్షేత్ర, నవంబర్ 25:** తమ ప్రభుత్వం శాంతిని కాంక్షిస్తోందని, కానీ.. దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ దీనికి అతిపెద్ద ఉదాహరణ అని పేర్కొన్నారు. సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ 350వ బలిదాన దినం సందర్భంగా హరియాణాలోని కురుక్షేత్రలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేరిట ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును ప్రధాని మోదీ విడుదల చేశారు. సత్యం, న్యాయం, విశ్వాసాల పరిరక్షణను తన ధర్మంగా భావించి దానికోసం గురు తేగ్ బహదూర్ జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. ఈరోజు ఉదయం రామాయణ నగరం అయోధ్యలో ఉన్నాను. ఇప్పుడు కృష్ణుడి నేల కురుక్షేత్రపై ఉన్నాను. రామమందిరంపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు కర్తార్‌పుర్ కారిడార్ ప్రారంభోత్సవం కోసం పంజాబ్‌లోని డేరా బాబా నానక్‌కు వెళ్లాను. ఆలయ నిర్మాణానికి మార్గం సుగమం కావాలని, రామభక్తులందరి ఆకాంక్షలు నెరవేరాలని ప్రార్థించాను. ఆ రోజు రామ మందిరానికి అనుకూలంగా తీర్పు వచ్చింది' అని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. నేడు మళ్లీ తనకు 'సిక్కు సంగత్' నుంచి ఆశీర్వాదాలు పొందే అవకాశం లభించిందన్నారు. 'సత్యం, ధర్మం పరిరక్షణకు కృష్ణ భగవానుడు నిలిచిన గడ్డ ఇది. గురు తేగ్ బహదూర్ సైతం సత్యం, ధర్మ, మత విశ్వాసాల పరిరక్షలుగా నిలిచారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గురు తేగ్ బహదూర్ స్మారక తపాలా బిల్ల, నాణెం విడుదల చేస్తున్నందుకు భారత ప్రభుత్వం గర్విస్తోంది. గురు సాంప్రదాయాన్ని ఇదే విధంగా కొనసాగించాలని అభిలషిస్తున్నాం' అని మోదీ అన్నారు. మొఘలుల హయాంలో తేగ్ బహదూర్ ఎంతో సాహసం చూపించారని, కశ్మీరీ హిందువులను ఇస్లాంలోకి బలవంతంగా మతమార్పిడి చేస్తుంటే దానిని వ్యతిరేకించి, వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన జీవితం, త్యాగం, క్యారెక్టర్ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఔరంగజేబు పాలనలో కూడా తేగ్ బహదూర్ తన సిద్ధాంతాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని, మత పరిరక్షణకు తన తలను కూడా సమర్పించారని అన్నారు. కాగా, కురుక్షేత పర్యటనలో భాగంగా శ్రీకృష్ణ భగవానుడు మహాభారత యుద్ధంలో వాడిన పవిత్ర శంఖం పాంచజన్యం గుర్తుగా నిర్మించిన 'పాంచజన్య మెమోరియల్'ను ప్రధాని ప్రారంభించారు. హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ కూడా ప్రధాని వెంట పాల్గొన్నారు.



# చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

**లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి • సీఎం రేవంత్ రెడ్డికి లేఖ**

**హైదరాబాద్, నవంబర్ 25:** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల- గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం గందరగోళం

**వందేమాతరం గీతానికి అవమానం • సీట్లలోంచి లేవని ఎంఐఎం సభ్యులు**

**బీజేపీ అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు**



**హైదరాబాద్, నవంబర్ 25 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్‌ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# కౌన్సిలర్ల తీరుపై మేయర్ ఆగ్రహం

**ఏకవచన సంబోధన ఏంటంటూ ప్రశ్న**

**హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ):** జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల తీరుపై నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఆమె.. కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను 'నువ్వు, నిన్ను, నీతో' అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కొత్త వారికి మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి మైక్ ఇవ్వాలో నాకు ఎవరూ చెప్పాల్సిన అవసం లేదన్నారు. ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని.. సభలో అందరూ హుందాగా మెలుగుతూ ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఎవరికి వారు స్వతహాగా మాట్లాడుతారని.. పక్క వాళ్లు డైరెక్షన్లు ఇవ్వడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లతో మేయర్ ఎంత గౌరవంగా వ్యవహరిస్తారో.. కార్పొరేటర్లు కూడా అంతే గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో.. కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు.




## సంపాదకీయం

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ!

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని సిఎం కొడంగల్ సభలో ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతానకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్ధితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతిలోనే పంచాయితీ ఎన్నికలకు సిద్దం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం–2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో–46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే ప్రక్రియ. ఎప్పుడూ ఇదే పద్దతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే–2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే–2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఋజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

# రామభక్తుల సంకల్పం సిద్ధించింది

- భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య
- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ









**అయోధ్య, నవంబర్ 25:** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యకమ్రంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్‌ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

## 500 ఏళ్ల కల నెరవేరింది

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు.





# ఢాకాకు హసీనా అప్పగింత

### భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

ఢాకా, నవంబర్ 25: తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లాదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివరాలు ఉన్న లేఖను కూడా భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. అసదుజ్జమాన్‌ను కూడా మరణ శిక్ష విధించినయ విషయాన్ని కూడా భారత్‌కు తెలిపామన్నారు.. 'ఈ ఇద్దర్నీ ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇరుదేశాల మధ్య ఉన్న అప్పగింతల ఒప్పందం ప్రకారం ఇది భారతదేశంపై కూడా ఒక బాధ్యత' అని లేఖలో బంగ్లాదేశ్ పేర్కొంది. అయితే ఈ లేఖపై న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించాల్సి ఉంది. కాగా ఐటిసి తీర్పును 'గమనించాము' అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గతంలో వ్యాఖ్యానించింది.

## బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

### సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు

**కోల్‌కతా,నవంబర్25(ఆర్‌ఎన్‌ఎ):** బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని, బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా బనగావ్ లో మంగళవారంనాడు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బెంగాల్‌లో బీజేపీ గేమ్‌లు చెల్లవని అన్నారు. 'బిహార్‌లో ఎన్నికలు జరిగాయి. పాపం..అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు బెంగాల్‌లో ఎంతమాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్‌ఐఆర్ పక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్‌ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సును వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు. ఎస్‌ఐఆర్ పక్రియను ఇంత హడావిడిగా చేపట్టడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. హడావిడి వ్యవహారంతో ఓటర్ల జాబితా నుంచి ప్రజలను తప్పించాలని చూస్తే బీజేపీని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఇప్పటి ఓటర్ల జాబితాతోనే 2024లో ప్రధాని ఓట్లు సంపాదించారని, ఇప్పుడు అదే ఓటర్లను తప్పిస్తే.. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా తప్పించాలని అన్నారు. తాను ఇక్కడ ఉన్నంత వరకూ ప్రజలను ఓటర్ల జాబితా నుంచి ఎవరూ తప్పించలేరని స్పష్టం చేశారు. దేశంలో చొరబాటుదార్ల ప్రవేశంపై మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఈ విషయంపై తనను ప్రశ్నించాల్సిన పనే లేదని, కేంద్ర ఏజెన్సీలే సరిహద్దులను నిర్వహిస్తున్నాయని అన్నారు. రైల్లు, విమానాలు, సరిహద్దుల భద్రత సెంట్రల్ ఏజెన్సీలే చూసుకుంటాయని, పాస్‌పోర్టులు, కస్టమ్స్, ఎక్సైజ్ జాగ్రత్తలు తీసుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు.

## పని ఒత్తిడితో బీఎల్‌ఓల మృతి

### సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు

### నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం


**న్యూఢిల్లీ, నవంబర్ 25:** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారం నివేదికలను కోరింది. బీఎల్‌ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్‌ఐఆర్‌ను నిలిపి వేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్‌ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్‌ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. పశ్చిమబెం గాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. బీఎల్‌ఓల మరణాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మండిపడ్డారు. ఇవి ఎస్‌ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు. ఈ పక్రియతో ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి? ఎన్ని మృతదేహాలు చూడాలని మమతాబెనర్జీ ప్రశ్నించారు. ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని బనగావ్‌లో మమతాబెనర్జీ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు.

# రాష్ట్రంలో ఇక 29 జిల్లాలు

మొదటి పేజీ తరువాయి

వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. సుమారు 3.49 లక్షల జనాభాతో రంపచోడవరం కేంద్రంగా ఈ గిరిజన జిల్లా రూపుదిద్దుకోనుంది. మార్కాపురం జిల్లా: ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లలోని 22 మండలాలను ఇందులో చేర్చారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు ఉంటాయి. కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఈ జిల్లాలో భాగం కానున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు.

మదనపల్లె జిల్లా: అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు కానుంది. కొత్తగా ఏర్పాటు చేయనున్న పీలేరు, పాత మదనపల్లె రెవెన్యూ డివిజన్లలోని 19 మండలాలను ఈ జిల్లాలో చేర్చారు. మదనపల్లె డివిజన్‌లో మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీఎం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు ఉంటాయి. పీలేరు డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉంటాయి. ఈ జిల్లా జనాభా సుమారు 11.05 లక్షలుగా ఉండనుంది.



**కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు**

మూడు కొత్త జిల్లాలతో పాటు, రాష్ట్రంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లు రానున్నాయి. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరును "వాసవీ పెనుగొండ మండలం"గా మార్చనున్నారు.

**ఇతర ముఖ్యమైన మార్పులు**

మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు అనేక మండలాలను, నియోజకవర్గాలను వేర్వేరు డివిజన్లు, జిల్లాల్లోకి మార్చారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లో చేర్చనున్నారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ నుంచి పెద్దాపురం డివిజన్‌లోకి మార్చనున్నారు. ఈ పునర్విభజన ప్రక్రియలో భాగంగా 17 జిల్లాల భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటుచేసుకోగా, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.

# మన నాగరికత భారతదేశానికి పునాది



**అమరావతి :** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

**అమరావతి :** ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

**అమరావతి :** లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

మొదటి పేజీ తరువాయి



ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హమీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు. 8 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

# ఇలాంటి కంటెంట్ వద్దు

మొదటి పేజీ తరువాయి

స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా ఓ టీడీపీ అభిమాని పోస్ట్ చేసిన వీడియోలో... ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నడుచుకుంటూ వెళుతుండగా.. జగన్ రోడ్డు పక్కన కూర్చుని ఓ ప్లకార్డు ప్రదర్శిస్తుండడడం చూడొచ్చు. ఆ ప్లకార్డుపై "నాకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వండి" అని రాసి ఉంది. ఈ పోస్టు వైరల్ కావడంతో లోకేశ్ స్పందించారు. "నా ప్రియమైన టీడీపీ కుటుంబానికి.. ఇలాంటి కంటెంట్ వెనుక ఉన్న భావోద్వేగాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ, వ్యక్తిగత దాడులు ఎప్పటికీ మంచివి కావు. మేం రాజకీయ ప్రత్యర్థులం కావచ్చు, కానీ మన చర్యలు గౌరవప్రదంగా ఉండాలి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. "మన మద్దతుదారులతో సహా ప్రతి ఒక్కరూ ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని నేను అభ్యర్థిస్తున్నాను. విభేదాలు ఉన్నప్పటికీ హుందాతనాన్ని పాటిద్దాం. ఆంధ్రప్రదేశ్‌ను బలోపేతం చేసే నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి సారిద్దాం" అని ఆయన కోరారు. రాజకీయ ప్రత్యర్థులపై అనవసరమైన ట్రోలింగ్‌కు స్వస్తి పలకాలని ఆయన పరోక్షంగా సూచించారు.

**ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి హామీ**

**మంత్రి నారా లోకేశ్‌తో గుడిసె ఆదికృష్ణమ్మ భేటీ**

ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. మంగళగిరిలో నారా లోకేష్ ను కలిసి ఆదోనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని జిల్లాగా ఏర్పాటుకు పునరాలోచన చేయలన్నారు. జిల్లాగా ఏర్పడే అన్ని అర్హతలు ఆదోనికి ఉందన్నారు. చాలా సంవత్సరాల నుండి ప్రజల్లో ఉన్న డిమాండ్‌ను గౌరవించాలని కోరామన్నారు. 44 గ్రామాలు కలిగి ఒకే మండలంగా ఉందని ఆదోనిని 3 మండలాలుగా విభజన చేయాలని కోరామన్నారు. పరిపాలన సులభతరం కావడానికి, ప్రజలకు సేవలు త్వరగా అందడానికి ఆదోని ప్రాంతాన్ని 3 మండలాలుగా విభజించాలని విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కొరకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పనకు పరిశ్రమలు నెలకొల్పాలని ఆదోని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, స్టార్టప్ సపోర్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించాలని కోరామన్నారు. ఆరోగ్యం , విద్యా రంగాల బలోపేతం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించడం, కొత్త కోర్సులు అందుబాటులో ఉండేలా కాలేజీలు ఏర్పరచాలని మంత్రి లోకేష్ కు అభ్యర్థించామన్నారు. ఆదోని స్థితిగతులపై తనతో పూర్తి సమాచారం ఉందని అక్కడ ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసు కుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.




# పోలీస్ కస్టడీకి జోగి రమేశ్

మొదటి పేజీ తరువాయి

ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఎపీ లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైసీపీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# తిరుమల పరకామణ చోరీ కేసు

**తిరుపతి :** తిరుమల పరకామణి చోరీ కేసులో వైకాపా నేత, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండళవారం విచారణకు హాజరయ్యారు. విచారణకు రావాలని సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సీఐడీ తాత్కాలిక కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను చోరీ చేస్తూ పట్టుబడిన పరకామణి ఉద్యోగి రవిపై 2023 ఏప్రిల్ 7న కేసు నమోదైంది. అప్పట్లో తితిదే ఏవీఎస్‌వోగా పనిచేసిన సతీశ్ కుమార్ ఫిర్యాదు మేరకు తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈకేసులో భాగంగానే భూమనను సీఐడీ అధికారులు విచారించారు.

# మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

## మరో వాయుగుండం ఏర్పడే అవకాశం

## రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్

**విశాఖపట్నం :** బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు

**విజయవాడ :** మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళ్లు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్‌కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**మధిర, నవంబర్ 25:( సమయం న్యూస్ ) :** మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించే మద్యం నూతన దుకాణ స్థలాలపై చర్యలు తీసుకోవాలి.

● సిద్దిపేట పోలీస్ కమిషనర్ వినతి పత్రం సమర్పించిన గజ్వేల్ బిజెపి నాయకులు.



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 25 :** గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్లో వైన్స్ యొక్క నిర్మాణం జరుగుతుంది ఇదే సంగాపూర్ రోడ్ లో సంతోషిమాత దేవాలయం ఐఓసీ సముదాయం బాలికల ఎడ్యుకేషనల్ హబ్ ప్రజలు ఉదయం పూట సాయంత్రం వాకింగ్ చేసుకునే గ్రౌండ్ కలదు ఇట్టి గ్రౌండ్ ఎదురుగానే వైన్స్ నిర్మాణం జరుగుతుంది గతంలో పిడిచేడు రోడ్ లో జననివాసాల మధ్య వైన్స్ ఉండడం వలన అక్కడ మందు తాగి విచక్షణ కోల్పోయి చత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడం వల్ల గజ్వెల్ లో చాలావరకు గొడవలు జరిగాయి ఇది పరిణామం దృశ్య దేవాలయ'కు నిత్యం మహిళలు వస్తుంటారు ప్రజల శ్రేయస్సు దృష్టి పెట్టి నిర్మాణంలో ఉన్న వైన్స్ ను మరొక ప్రదేశంలో మార్చగలరని సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం

ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, దేవులపల్లి మనోహర్ యాదవ్, వెంకట్ రెడ్డి, సురేష్, శివకుమార్, నాయిని సందీప్, బారు అరవింద్, మంకిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిమగిరి ఆప్త మిత్ర బృందం చేయూత



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 25 :** గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన ఉబ్బని మల్లయ్య భారతి లా కూతురు నికితా వివాహానికి హిమగిరి ఆప్తమిత్ర బృందం తరఫున బారు అరవింద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో సింగీతం అశోక్ గౌడ్, బింగి శ్రీనివాస్ రాజేశ్వర్ రెడ్డి కొలుగూరు నరేష్ గౌడ్ మద్ది నరేందర్ తత్తరీ గిరిబాబు షకీల్ మల్లం సుమతి ఉబ్బని ఆంజనేయులు తుం రామ్ గడ్డం నవీన్ తత్తరి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పట్నం మహేందర్ రెడ్డి
- మేడ్చల్ లో వడ్డీ లేని రుణాల పంపిణీ
- మేడ్చల్ నియోజకవర్గం లో తెలంగాణ శాసన మండలిలో
- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటన.



**మేడ్చల్ మల్కాజిగిరి నవంబర్25( సమయం న్యూస్).:** శామీర్పేట పరిసర అలియాబాద్ శుభం కన్వెన్షన్ లో మేడ్చల్ నియోజకవర్గం చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మహేందర్ రెడ్డి. పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు. మేడ్చల్ నియోజకవర్గం లో గత 24 నెలలుగా రెండు కోట్ల 53 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేశారుని మహేందర్ రెడ్డి వివరించారు. మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చిదిద్దుకుంటారు. అందు కోసం అమ్మ ఆదర్శ పాఠ శాలల కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలోనే దేశ అధ్యక్షులు, పలు కంపెనీల సీఈవోలుగా మహిళలు ఉన్నారు. మహిళలతోనే కుటుంబాలు సమాజాలు అభివృద్ధి చెందుతా యి. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ మనో చౌదరి అన్నారు. మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందుతూనే ఆ సమాజం ఆ దేశం ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఇంటి పనులు వంట పనులు వీటికి తోడు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. మహేష్ గౌడ్, ముజబుద్దీన్, ఆర్డీఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రావులపల్లి రైతు వేదికలో రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్)

- వీడియో కాన్ఫిరెన్స్ లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్
- మంగళవారం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం లో భాగంగా





**కొడంగల్ మండలం, నవంబర్25.(సమయం న్యూస్)**

1. వరి విత్తనాల పంపిణీ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ స్కీమ్ ద్వారా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావ్ గారిచే పంపిణీ.
2. నూతన విత్తన చట్టం అమలు-విధి విధానాలు మరియు అవగాహన కార్యక్రమం.
3. వరి మరియు పత్తి పంటల కోతల అనంతరం అవశేషాల నిర్మూలన యాజమాన్య పద్ధతులు. అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది

ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్, ఎఎంసి చైర్మన్,,పిఏసీఎస్ (ఛైర్మన్ శివకుమార్ గుప్తా,ఎంఏఓ కొడంగల్ ఎన్ శ్రీలత,ఎఇఓ లు సుమ,శ్రీపతి రెడ్డి మరియు గ్రామ పెద్దలు వన్నె బస్వరాజు, చెన్నబస్వరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, లవకుమార్, గ్రామ రైతులు రావులపల్లి రైతు వేదిక, కొడంగల్ మండలంలో నిర్వహించబడిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరయ్యారు.

# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

- విధుల్లో అలసత్వం వద్దు
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.
- ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖపరమైన సమస్యలు గానీ
- ఎప్పటికప్పుడు పరిష్కరించాలి-ఎస్పీ





**వికారాబాద్, నవంబర్,25(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ , స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించ్ుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# వికారాబాద్ జిల్లాలో BOCW అవగాహన సదస్సుల కార్యక్రమం ప్రారంభం





**వికారాబాద్, నవంబర్,25(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరఫున 10 రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సులు సామాజిక భద్రత పథకాలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ బి. వాల్య అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ యాదయ్య అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందడానికి BOCW రిజిస్ట్రేషన్ % రీన్యువల్ తప్పనిసరి అని, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అందరూ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రధాన సంక్షేమ పథకాలు :

1. ప్రమాద మరణ సహాయం లిరూ ₹10,00,000/-
2. సహజ మరణ సహాయం %-% రూ₹2,00,000/-
3. వైకల్య సహాయం- రూ₹5 లక్షల వరకు.
4. పెళ్లి కానుక - రూ ₹30,000/-
5. ప్రసూతి సహాయం %-% రూ₹30,000/-
6. హాస్పిటలైజేషన్ రిలీఫ్ - నెలకు =о%.4500/- గరిష్టంగా 3 నెలలు వరకు.
7. నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం %- ₹.50,000/-
8. ఆయుష్మాన్ భారత్ %- ₹%5 లక్షలు వార్షికం.

ఈ 10 రోజుల అవగాహన కార్యక్రమం లో (24-11-2025 నుండి 03-12-2025 వరకు) భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరుచున్నారు.

సంగ్రహం:

BOCW కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవగాహన సదస్సులు, ప్రతి నిర్మాణ కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం.

జిల్లా కార్మిక శాఖ, యూనియన్లు, కాంట్రాక్టర్లు, స్థానిక సంస్థలు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

# మహిళలకు ఇందిర మహిళ చీరలు, వడ్డీ లేని రుణాలను పంపిణీ

- చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ .



**మహబూబాబాద్, నవంబర్.25( సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గిరిజన భవన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, కురవి మండల కేంద్రంలో ముఖ్య అతిదిగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొని పంపిణీ చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 70 లక్షల 195 రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మరియు కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఎహెచ్ఓ మరియన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కవిత, ట్రేని డిప్యూటీ కలెక్టర్ ఐతు నితీష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రాజేశ్వరరావు, రఘుపతి రెడ్డి, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సీరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,అధికారులు, రైతులు స్వయం సహాయక సంఘాలకు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం

- బతుకమ్మ చీరల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 25 :** గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట సభలను ఏర్పాటు చేసి అమలు కాని రిజర్వేషన్లతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం తెలంగాణ బీసీ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు రేవంత్ రెడ్డి బీసీ ప్రజలతో చెలగాటమాడుతున్నారని రాబోయే రోజులలో బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతారని తెలిపారు భారతదేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ జరుపుతారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయలేదని కేవలం సర్పంచ్ ఎన్నికల లో ఓట్ల కోసమే నామమాత్రంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని అది కూడా పూర్తిగా చేయడం లేదని ఒక్క గ్రామంలో 1000 మంది మహిళలు ఉంటే కేవలం 300 మంది మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ మిగితా 700 మంది మహిళలకు 70% మంది మహిళ లకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడం చాలా దారుణం అన్నారు గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 18 సంవత్సరాల నుంచి పండు ముసలామె వరకు పార్టీలకతీతంగా అధికారులతో బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారుఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా మోసం చేస్తుందని తెలిపారు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వడంలో మోసం, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీల పంపిణీల మోసం, ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వడంలో మోసం, వృద్ధులకు 4000 పెన్షన్ను ఇవ్వడంలో మోసం, ఆటో డ్రైవర్లకు, కూలి రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వడంలో మోసం, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో మోసం రైతులకు 24 గంటల కరెంటు, మద్దతు ధర కల్పించడంలో మోసం, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంలో మోసం ,రైతులకు బోనస్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని తెలిపారు హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తెలిపారుకాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 2 లక్షల 50 వేల కోట్ల అప్పుచేసి ఏ సంక్షేమ పథకానికి ఖర్చుపెట్టారో, ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్లాక్మెయిల్ దోపిడి రాజకీయాలు చేస్తున్నారని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికలలో ప్రజల సొమ్మును ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక చిల్లిగవ్వ కొత్త పని కూడా చేయలేదని ఎద్దేవ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కొబ్బరికాయలకు మాత్రమే పరిమితమైందని తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో ఒక శాడిస్ట్ ముఖ్యమంత్రి రాజ్యమేలుతున్నాడని మండిపడ్డారు గత కేసిఆర్ ప్రభుత్వంలో సబండవర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు గత కెసిఆర్ పాలనలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందని గుర్తు చేశారు కానీ నేడు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో దివాలా రాష్ట్రంగా మారిందన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గతంలోని కేసీఆర్ ప్రభుత్వానికి నేడు రాజ్యమేలుతున్న శాడిస్ట్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్ ఇస్ వేసుకొని ఎన్నికలలో ఓటు వేయాలని తెలిపారు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, మాజీ ఎంపీపీ అమరావతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీలు స్వామి, ఆంజనేయులు, అశోక్, నాయకులు మద్దిరాజిరెడ్డి రఘుపతి రెడ్డి,ఉమర్,అహ్మద్ తదితరులున్నారు

# మీడియా వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**నారాయణపేట, నవంబర్,25(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా కొనసాగింది. ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక సమన్వయం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని ఈ క్రికెట్ మ్యాచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించి కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఎస్పీ మాట్లాడుతూ…“పోలీస్, మీడియా రెండూ సమాజానికి సేవ చేసే ముఖ్యమైన రంగాలు అని, ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అర్థం చేసుకునే స్వభావాన్ని,టీమ్ స్పిరిట్‌ను మరింత పెంచుతాయి” అని అన్నారు. అయితే టాస్ గెలిచిన మీడియా జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేశారు. అనంతరం 45 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పోలీసు జట్టు 6 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో మీడియా టీమ్, పోలీస్ టీమ్‌లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. ప్రేక్షకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు. అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, సీఐ శివ శంకర, పోలీస్ పీఆర్ఓ సి వెంకట్ రాములు, డీ పీ ఆర్ ఓ ఎండి రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్.ఐ. నరసింహా, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, జర్నలిస్టులు,పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ చీఫ్ అంక్షారెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 25 :** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన తూకుంట అంక్షారెడ్డి మంగళవారం రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, సీతక్క, ఎమ్మెల్యే రాజ్ సింగ్ ఠాకూర్ తదితరులను కలిసి సత్కరించడంతోపాటు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలుపగా, సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేలా కృషి చేయనున్నట్లు వారితో ఆమె స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, కాంగ్రెస్ నేతలు శివారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు వారి వెంట ఉన్నారు.

# మహిళలని కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- సత్తుపల్లి ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి



**ఖమ్మం , నవంబర్ 25 : ( సమయం న్యూస్ ) :** మహిళలను కోటీశ్వరులు చేయడమే తమ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక ఎం ఆర్ గార్డెన్ లోజరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులుడాక్టర్ మట్టా రాగమయిమాట్లాడారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదన్నారు. ఇందుకుగానుమంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ , సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల ఎం.ఆర్.ఓ , ఎంపీడీవో , ఎంఎస్ , ఏపిఎం లు ,గ్రామ దీపిక లు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ ఇండస్ట్రీస్ పత్తి మిల్లును సందర్శించిన వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి- రాజారత్నం

- ప్రతి రైతులు వ్యక్తిగతంగా “కపాస్ కిసాన్”
- అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలి



**కొడంగల్, నవంబర్,25(సమయం న్యూస్) :** మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం నీటూరు గెట్ దగ్గర ఉన్న విజయ ఇండస్ట్రీ పత్తి మిల్లు ను సందర్శించారు. వారు అక్కడ రైతులకు తమ యొక్క పత్తిని సీ.సీ.ఐ కి అమ్మాలంటే ముందుగా ప్రతీ రైతులు వ్యక్తిగతంగా “కపాస్ కిసాన్” అనే మొబైల్ అప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి మాత్రమే మిల్లుకు పత్తిని తీసుకొని వెళ్ళాలి అని, స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నం. అక్టివేషన్ లేని వారు ఫోన్ నెం. అప్డేషన్ కోసం మీ వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర కి వెళ్లి చేయించుకోవాలి. ఫోన్ నెం. అప్డేషన్ తప్పనిసరి. కావున రైతులందరూ ఇట్టి విషయాన్నిగమనించి స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తి అమ్మవాల్సింది గా రైతులకు సూచించారు. వారితో పాటు కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్, ఎఎంసి చైర్మన్,ఎంఐఓ కొడంగల్ ఎన్ శ్రీలత మరియు సీసీఐ అధికారులు ఉన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

- కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్,25(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా విడుదల చేయగా ఈ రోజు స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23 ,కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలు ,నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ మక్బూల్ మృతి..

- కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంతాపం



**పరిగి మున్సిపల్(మం)నవంబర్,25(సమయం న్యూస్) :** పరిగి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, క్యాంటీన్ మక్బూల్ గా పేరొందిన సయ్యద్ మక్బూల్ అహ్మద్ (78) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే ప్రాంతంలో విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన అంత్యక్రియలలో వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహమ్మద్ అలీ పాల్గొని సయ్యద్ మక్బూల్ కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి ప్రాంతంలో వ్యాపార రంగంలో సయ్యద్ మక్బూల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అనేక మందికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. సయ్యద్ మక్బూల్ మృతి పరిగి ప్రాంతానికి పెద్ద లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు కలగాలని ఆకాంక్షించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవికుమార్, నయీం, మసరత్ తదితరులు వున్నారు.

## మహిళల అభివృద్ధి - సమాజ అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షట్ పేట నవంబర్ 25 (సమయం న్యూస్).:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా

- ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు తరలిస్తే ఊరుకోం.
- రైతులకు బాసటగా బీఆర్ఎస్..
- రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ద్రోహం చేస్తే ఊరుకోము.
- రైతులకు మద్దతు ధర కల్పించాలి..
- కోస్గి రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి..



**కోస్గి మున్సిపల్ (మం)నవంబర్,25(సమయం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధర్నా చేపట్టారు. మంగళవారం స్థానిక శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో రైతులకు మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు తప్పుడు విధానాల వల్ల పత్తి, వరి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. రైతులు తాము పండించిన పత్తి పంట అమ్ముకోవడానికి అవకాశం లేకుండా చేసారని 8,100 రూపాయలు పత్తికి మద్దతు ధర ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో రైతులు కేవలం 6,000 రూపాయలకే పత్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతు క్వింటాల్ మీద 2000 రూపాయలను నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి చేతల్లో నరకం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నో సార్లు ఢిల్లీకి పోయిన ముఖ్యమంత్రికి పత్తి రైతుల గురించి కేంద్రానికి విన్నవించే అవకాశం రాలేదా అని ప్రశ్నించారు. రైతులకు పత్తి, వరి రైతులకు కనీస మద్దతు ధర అందిం చలేక పోతున్నారా అని అన్నారు. కేసీఆర్ ని తిడుతూ బీఆర్ఎస్ ని నిందించడం తప్ప మరో పని చేతకదాని అన్నారు. రైతు సంక్షేమము, రైతుల పట్ల చిత శుద్ధి ఉంటే గ్రామగ్రామాన కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా కోస్గికి మంజూరైన ఇంజనీరింగ్ కళాశాల, కొడంగల్ కు మంజూరైన మెడికల్ కళాశాలలు యధావిధిగా అక్కడే కొనసాగాలని, ఎవరి ప్రయోజనం కోసం రెండు కళాశాలలను హకీం పేట్ కు తరలిస్తున్నావో సమాధానం చెప్పాలని అన్నారు. ఆనాడు రైతులు, బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసింది ఫార్మా కంపెనీలను అడ్డుకునేందుకే కానీ నియోజక వర్గ అభివృద్ధిని కాదని స్పష్టంచేశారు. హకీంపేట్ కూడా కొడంగల్ లో అంతర్భాగమే కాబట్టి అక్కడ అభివృద్ధిని మేము అడ్డుకోమని, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు మాత్రం తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. రైతుల, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజక వర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు యువకులు పాల్గొన్నారు.

# సీఎం శ్వేత పత్రం విడుదల చేయాలి

- బిజెపి నాయకులు , మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం,నవంబర్25: ( సమయం న్యూస్ )** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో పెద్ద అభివృద్ధి కార్యక్రమంగా హడావిడిచేస్తోందని , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోరేవంత్ రెడ్డిఅత్యధిక అప్పుల తోరాష్ట్రాన్ని దివాలా తీస్తున్నరని , ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా ఆరోపణలు విమర్శలు చేస్తూ వెంటనే సీఎందీనిపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని బిజెపి జాతీయ నాయకులు , మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 42% రిజర్వేషన్లనుహామీప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోపక్కబీసీలను మోసం చేస్తుందని ఆ బ్రహ్మాండంగా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన 'యూనిటీ ఆఫ్ మార్చ్'కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మొహం చాటేయడం విచారకరమని , ఈ అంశాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఇది కేవలం ఒక పార్టీ కార్యక్రమం కాదని, దేశవ్యాప్తంగా పార్టీలకతీతంగా జరుగుతున్న జాతీయ కార్యక్రమమని గుర్తుచేశారు. ఇది పటేల్ను అవమానించటమేనని దుయ్యబట్టారు. ఫ్యూచర్ సిటీపేరుతోప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ,తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్పరిధిలోని వేలాది ఎకరాల పారిశ్రామిక భూములను పబ్లిక్ యుటిలిటీ పేరుతో 'ల్యాండ్ యూజ్'మార్చడానికి తెరవెనుక భారీ స్కెచ్ వేశారని ఆరోపించారు. ఈ అంశం పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ (అమృత్ భారత్), ఎరువుల సబ్సిడీ వంటివి కేంద్ర నిధులతో జరుగుతుంటే.. స్థానిక కాంగ్రెస్ నేతలు తామే చేసినట్లు స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో మాత్రం రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని, ధాన్యం కొనుగోళ్లలో బోనస్ ఊసే లేదని ఆరోపించారు. సత్తుపల్లిలో న్యాయం కోసం పోరాడుతున్న గిరిజన, బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు బనాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులునెల్లూరి కోటేశ్వరరావు , నాయకులు ఇవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, మంద దపు సుబ్బారావు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్, సుదర్శన్ మిశ్రా, నున్న రవి కుమార్, సైదేశ్వరరావు, వీరెల్లి రాజేష్, నెల్లూరి బెనర్జీ, సురేందర్ రెడ్డి, వీరంరాజు, రజినీ రెడ్డి, దొడ్డా అరుణ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు

- విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**నర్సాపూర్ నవంబర్25( సమయం న్యూస్). :** ధాన్యం కొనుగోళ్లలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారంనర్సాపూర్ మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రిజిస్టర్లను సరిగ్గా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతాం రాగానే కొనుగోలు చేయాలనీ, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. వివరాలు వెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేసి... రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతా లోకి నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కి... ఇప్పటివరకు 57,051 మంది రైతుల నుండి 2,14,856.640 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 347.56 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. సన్నధాన్యం విషయంలో 5008 రైతులకు రూ 11.56 కోట్ల బోనస్ చెల్లింపు పూర్తి చేశామని తెలియజేశారు. అనంతరం నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సేవలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు

# మహిళా శక్తి తో జిల్లా సమగ్ర అభివృద్ధి.

- జిల్లా కలెక్టర్, జితీష్ వి పటేల్.
- వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి, వ్యాపార దక్షత పెరుగుతోంది :
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.
- మహిళా శక్తితో జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుంది
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం నవంబర్ 25( సమయం న్యూస్) :** మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొత్త గూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు కొత్త గూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రూ. 304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు విడుదల కావడం మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని చెప్పారు. రుణాలను క్రమశిక్షణతో తిరిగి చెల్లించడం వ్యాపార దక్షతను పెంపొందిస్తుందని, పెట్రోల్ బంకులు, బస్సులు, సోలార్ ప్లాంట్లు వంటి రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ చీరల పంపిణీ సందర్భంగా మహిళలో కనిపించిన సంతోషం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మాట్లాడుతూ..జిల్లాకు మొత్తం రూ. 10 కోట్లు 74 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసింది అని తెలిపారు. అశ్వరావుపేటకు రూ. 2.70 కోట్లు, భద్రాచలంకు రూ. 1.51 కోట్లు, కొత్తగూడెంకు రూ. 1.97 కోట్లు, పినపాక రూ. 2.66 కోట్లు, ఇల్లందుకు రూ. 1.38 కోట్లు కేటాయించగా, మొత్తం 11,423 మహిళా సంఘాలకు లబ్ది చేకూరిందని వివరించారు. రుణాలను సమర్థవంతంగా వినియోగిం చుకొని కొత్త పరిశ్రమలను స్థాపించి మహిళా కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా వైపు రాష్ట్ర, జాతీయ స్థాయి పరిశ్రమలు ఆసక్తి గా చూస్తున్న నేపథ్యం లో మహిళా సంఘాలు కొత్త సాంకేతిక పద్ధతులను, ప్రయోగాత్మక యూనిట్లు, మరిన్ని ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లాకు లభించిన 'జల్ సంచయ్-జన్ భాగీదారీ' జాతీయ అవార్డు మహిళా సంఘాల సమిష్టి కృషి ఫలితమే అని కలెక్టర్ అన్నా రు. మహిళ సమాఖ్య సభ్యులు పలుగు పార పట్టి ఇంకుడు గుంతలు త్రవ్వడం ద్వారానే ఇది సాధ్యమైంది అన్నారు. అదేవిధంగా, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల మరమ్మతులు పూర్తి చేసామని, పాఠశాలలలో శానిటేషన్ కోసం కూడా నిధులు విడుదల చేయడం జరుగుతుందని అమ్మ ఆదర్శ కమిటీ పర్యవేక్షణలో పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇంటి ఆవరణలో చిన్న యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలు మంచి ఆదాయం ఆర్జించవచ్చని, బ్యాంకుల నుండి అవసరమైన సహకారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 50 శాతం అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో అటవీ ఉత్పత్తుల ఆధారంగా మరిన్ని యూనిట్లు స్థాపించేందుకు మహిళలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఫర్నిచర్ తయారీ శిక్షణలో మహిళల అధిక పాల్గొనడం మహిళా శక్తి ప్రతిభకు సాక్ష్యమనిఅన్నారు. లబ్ధిదారులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు- సహకార సంఘ అధ్య క్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొ త్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య,అదనపు డి ఆర్ డి ఏ నీలేష్ డ్వాక్రా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి

- అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- బహుముఖ వ్యూహం అమలు..
- పోలీస్ శాఖ నుంచి రక్షణ చర్యలు చేపడుతున్నాం..
- కరీంనగర్ సిపి గౌష్ ఆలం..
- రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్..




**కరీంనగర్ నవంబర్25( సమయం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో పోలీస్ కమిషనర్ సిపి గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ.. భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సి పి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్ మున్సిపల్ నేషనల్ హైవే ఆర్ అండ్ బి ఆర్ టి సి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలనీ, అందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు అనుమతిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాను అధికారులంతా సమిష్టిగా తీర్చిదిద్దాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు బహుముఖ వ్యూహం..**
**కరీంనగర్ సిపి గౌష్ ఆలం..**

జిల్లాలో ఆయా రహదారులపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ తరఫున బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి గౌష్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ టు హైదరాబాద్ వరంగల్ రూటు జగిత్యాల సిరిసిల్ల చొప్పదండి రూట్ లో రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఆయా రహదారుల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీస్ శాఖ నుంచి పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని దీనివల్ల కొంతవరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేశామని చెప్పారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగం నిర్లక్ష్యంగా మద్యం తాగి డ్రైవింగ్ చేయడమేనని తెలిపారు. కరీంనగర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని పనిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎక్కడ ఏం అవసరం ఉన్నా అధికారులు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు స్కూల్ పిల్లలు ఎవరైనా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా అనుమతించ బడిన వేగం వరకే వాహనాలు నడపాలని అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధిస్తున్నామని తెలిపారు. అదే విధంగా రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకే డిజిపి శివదర్ రెడ్డి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా చేపడుతున్నామని సిపి తెలిపారు..జాతీయ రహదారిపై పరిమితికి లోబడి వాహనం వేగం ఉండాలని పరిమితికి మించి వాహనాన్ని నడిపినట్లయితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించి సిబ్బంది జరిమానా వేస్తామని చెప్పారు. వాహన దారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్టీవో శ్రీకాంత్ చక్రవర్తి ఏసీపీలు విజయ కుమార్, వెంకటస్వామి శ్రీనివాస్ జి, యాదగిరి స్వామి, పలువురు సిఐలు ఎస్సైలు అధికారులు పాల్గొన్నారు.

# నాలా ల్లో పేరుకుపోయిన సిల్ట్ నుతొలగించాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్,
- పిస్తా హౌస్ ప్రాంతాల తో సిల్ట్ తొలగింపు పరిశీలన.



**+౭౦ీజ 25 నవంబర్ 2025: వరంగల్ నవంబర్25( సమయం న్యూస్).:** నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగుకాలువల్లో జే సి బి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ నాల ల్లో పేరుకుపో యిన సిల్ట్ ను తొలగించాలని ఎక్కడ కూడా డ్రైన్ లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని, ప్రధానం గా జంక్షన్ (కూడళ్లలో) ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికపుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "ఉక్కు మనిషికి ఘన నివాళి"



**జమ్మికుంట నవంబర్ 25 (సమయం న్యూస్):** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి వి. మాధవి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హుజరాబాద్ గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ భారతదేశాన్నీ ఐక్యతకు చేసిన కృషిని సేవలను వివరించారు. డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మై భారత్ కరీంనగర్ ఎం. వెంకట్ రాంబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గారి పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడిగానే కాకుండా స్వతంత్రానంతరము సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుందారని అన్నారు. నేటి యువత సర్దార్ పటేల్ గారిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో ఒక ఉన్నతమైన లక్ష్యంతో కష్టపడితే మీరు కూడా ఉన్నతమైన స్థితికి చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులు తో బయలుదేరి మోదుగుల గూడెం చౌరస్తా జమ్మికుంట వరకు నిర్వహించడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ పాదయాత్రలో బి. రవీందర్ మై భారత్ ప్రోగ్రాం అధికారి, కరీంనగర్, శ్రీ పి. శ్రీనివాస్ గారు పాదయాత్ర కరీంనగర్ జిల్లా కన్వీనర్, మాడా వెంకటరెడ్డి గారు పాదయాత్ర జిల్లా కో-కన్వీనర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ గారు, ఏ. సంతోష్ కుమార్ గారు ఎంసిఆర్ హెచ్ఆర్డి కరీంనగర్ వివిధ కళాశాలల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ఎన్సిసి అధికారులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజ్ విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 545 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

ఇట్లు
ఎం. వెంకట్ రాంబాబు,
జిల్లా యువజన అధికారి, మేరా యువ భారత్,కరీంనగర్ జిల్లా.

# జీసీసీ సొసైటీ ల సర్వసభ్య సమావేశాలు



**ఆదిలాబాద్ నవంబర్ ,,25( సమయం న్యూస్).:** మంగళవారం నాడు ఆదిలాబాద్ మరియు ఇచ్చోడా జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాలను గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ చైర్మన్ సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్లు చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపో లను బలోపేతం చేసి, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొన్న, సొయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. అవసరమైన చోట గోడౌన్ లు రేపైర్స్ చేయాలనీ, వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీస్కొని, పనులు ప్రారంభించాలని తీర్మానించారు.

జీసీసీ కి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు. మేనేజర్లు ఇస్తారి, గులాబ్ సింగ్, ఆదిలాబాద్, ఇచ్చోడా సొసైటీ ల సిబ్బంది, డివిజనల్ సిబ్బంది, అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మొగుళ్ళ పల్లి నవంబర్ 25( సమయం న్యూస్).:** మంగళవారం మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మి వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలు పెంపకం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం పొన్నాల లక్ష్మి వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడిలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

• పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ నవంబర్ 25 (సమయం న్యూస్) :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల రాయితీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి గారు

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు గాను 3465 మహిళా సంఘాలకు 3 కోట్ల 60 లక్షల రూపాయల వడ్డీలేని రుణ రాయితీ చెక్కును మహిళా సంఘాలకు అందించిన పోచారం గారుఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.

• రాష్ట్ర పర్యాటక సంస్త ఛైర్మెన్పటేల్ రమేష్ రెడ్డి.



**సూర్య పేట నవంబర్ 25 ( సమయం న్యూస్):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశ్యం తో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలో జి వి వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గమునకు చెందిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా పర్యాటక సంస్థ చైర్మన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ అవుతాయని, మహిళలకు 30 లక్షలు రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సు కొనుగోలు చేసి లీజ్ కు తీసుకొని నెలకు 70,000 ఆదాయం వచ్చేలా చూస్తున్నామని, సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు కు రుణాలు ఇచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుట నాణ్యమైన చీరలను సారేగా మార్చి ఇస్తున్నామని అన్నారు.

తదుపరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.

మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంక్ లు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామని, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామని గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేయగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారే పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు.

అనంతరం సూర్యాపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన 1998 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు కింద 1.51 కోట్ల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు అందజేశారు.సూర్యాపేట నియోజకవర్గం లో 40533 మంది లబ్ధిదారులకు చీరలు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణు మాధవ్, తహసీల్దార్ కృష్ణ య్య, ఏ పి డి సురేష్, ఎంపిడిఓ బాల కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్28 న బ్యాంకులో క్లైయిమ్ చేసుకోలేని ప్రత్యేక కార్యక్రమం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**భూపాల పల్లి నవంబర్ 25( సమయం న్యూస్).:** క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమంమీ డబ్బు, మీ హక్కు2025 నవంబర్ 28న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం.. ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని, 2025 నవంబర్ 28న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిబిరం జరుగుతుందని తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు.. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని ఆయన సూచించారు.

## వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ నవంబర్ 25( సమయం న్యూస్).:** ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్లు విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. లను దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజమానులు అయ్యే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.

మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు కలిసి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. [25/11, 17:22] Adl.Pro Untnur: జీసీసీ సొసైటీ ల సర్వసభ్య సమావేశాలుమంగళవారం నాడు ఆదిలాబాద్ మరియు ఇచ్చోడా జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాలను గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ చైర్మన్ సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్లు చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపో లను బలోపేతం చేసి, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొన్న, సోయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. అవసరమైన చోట గోడౌన్ లు రేపైర్స్ చేయాలనీ, వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీస్కొని, పనులు ప్రారంభించాలని తీర్మానించారు. జీసీసీ కి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్లు ఇస్తారి, గులాబ్ సింగ్, ఆదిలాబాద్, ఇచ్చోడా సొసైటీ ల సిబ్బంది, డివిజనల్ సిబ్బంది, అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## మిల్లెట్ ఉత్పత్తుల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు మహిళ సంఘాలకు ఆర్థికంగా బలోపేతం

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ఘనపూర్ నవంబర్25( సమయం న్యూస్).:** చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలకు మిల్లెట్ ఆహార పదార్థాల విక్రయాల కోసం మంగళవారం ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిల్లెట్ ఆహార పదార్థాలు వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లెట్ ఉత్పత్తుల విక్రయాలను విస్తృతం చేసి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రజల్లో మిల్లెట్ ఆహారాల వినియోగం పెరిగేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మిల్లెట్ ఆహార ఉత్పత్తులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారుప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిరంతరం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ సంగ సభ్యులు రజిత తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళ పల్లి నవంబర్ 25(సమయం న్యూస్) :** మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలోని మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకుగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిననాటి నుంచి మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని వివో సంఘాలకు అప్పగిస్తే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేస్తామని దాని ద్వారా మహిళలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. నేడు ఆడబిడ్డలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు వస్తున్నాయని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ఆసరాగా చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 4 లక్షల 70 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి నూనె తీసే పరిశ్రమ అలాగే పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. దున్నుకునే రైతులకు భూమి హక్కులు కల్పించేందుకు భూ భారతి చట్టం తెచ్చి నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాలు పథకాన్ని అమలు చేశారని అలాంటి ఉక్కు మహిళ ఇందిరమ్మను స్ఫూర్తితో తీసుకొని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ధనవంతులు తినే సన్న బియ్యం నేడు పేదోళ్లు తింటు న్నారని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా 4 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మరో యాదాద్రి టెంపుల్ గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. బిగులోని దేవాలయం అభివృద్ధికి 6 కోట్ల రూపాయల మంజూరు చేసినట్లు తెలిపారు. 660 కోట్ల రూపాయలతో భోపాల పల్లి నుండి గూడెప్పాడు వరకు 4 వరసల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. 52 కోట్లతో రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 6107 మహిళా సంఘాల సభ్యులకు 3.20 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని మహిళలు అవగాహన కలిగి ఉండి అభివృద్ధి సాధించాలని సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు ద్వారా 12 కోట్ల రూపాయలు పనులు పాఠశాలల్లో చేపించినట్లు తెలిపారు. ఇందిరా మహిళల శక్తి క్యాంటీన్లు, మహిళలకు కుట్టు మిషన్లు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, ఆర్టిసి బస్సులు, పెట్రోల్ బంకులు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని వేళల కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, డిసిసిబి చైర్మన్ నరసింహారావు, జిల్లా, మండల సమాఖ్యల చైర్మన్లు,కార్యదర్శులు, డిపిఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి లాంఛనమే..

## చేతులెత్తేసిన టీమిండియా

**రెండో ఇన్నింగ్స్ లోనూ అదే తడబాటు**

**27 పరుగులకే 2 వికెట్లు సమర్పణ**

**భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యం**

**260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్**

**522 పరుగుల వెనుకంజలో టీమిండియా**

**విజయానికి 8 వికెట్ల దూరంలో సౌతాఫ్రికా**



సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో టీమిండియా చేతులెత్తేసింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది. ఆఖరి రోజు పిచ్ స్పిన్నర్లకు మరింత అనుకూలంగా మారనుంది.అంతకుముందు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా 78.3 ఓవర్లలో 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 పరుగులు కలుపుకొని మొత్తం 548 పరుగుల ఆధిక్యం సాధించింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(180 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 94) తృటిలో సెంచరీ చేజార్చుకోగా.. టోనీ డీ జోర్జీ(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా ఒక్కడే(4/62) నాలుగు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్(1/67) ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోవాలంటే ఈ రోజు మిగిలిన 20 ఓవర్లతో పాటు ఆఖరి రోజు పూర్తిగా బ్యాటింగ్ చేయాలి. లేదంటే ఘోర పరాజయాన్ని భారత్ మూటగట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. ఈ క్రమంలోనే భారత జట్టుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 549 పరుగుల భారీ లక్ష్యాన్ని చూసి ఈ మ్యాచ్ గెలిచినట్టేనని నిట్టూరుస్తున్నారు. టెస్ట్‌ల్లో టీమిండియా మరో ఘోర పరాజయం తప్పేలా లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో టీమిండియా టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు దారుణంగా విఫలమైంది. సీనియర్ ఆటగాళ్లు కూడా పరుగులు చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ రాహుల్ అత్యధిక స్కోరు కేవలం 39 పరుగులు కాగా, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఇద్దరి అత్యధిక స్కోరు కూడా 27 పరుగులే. ధ్రువ్ జురెల్ అయితే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. అయితే ఈ సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ వాషింగ్టన్ సుందర్. మూడు ఇన్నింగ్స్‌లలో కలిపి 108 పరుగులు (అత్యధికం 48) చేశాడు. సుందర్ ఒక్కడే 100 పరుగుల మార్కును దాటగా, మిగతా స్టార్ బ్యాట్స్‌మెన్‌లు ఎవరూ వంద పరుగులు కూడా చేయలేకపోయారు.

భారత బ్యాట్స్‌మెన్‌లకు సెంచరీ సాధించడం ఈ సిరీస్‌లో ఒక కలగా మారింది. టీమిండియాకు ఇప్పుడు గౌహతి టెస్టులో నాలుగో, ఆఖరి ఇన్నింగ్స్‌లో మాత్రమే బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చివరి ఇన్నింగ్స్‌లో కూడా ఏ ఒక్క భారత బ్యాట్స్‌మెన్ సెంచరీ చేయలేకపోతే, అది ఒక చెత్త రికార్డుగా నమోదవుతుంది. గత 30 సంవత్సరాలలో భారత గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌లలో, టీమిండియా తరఫున కనీసం ఒక్క సెంచరీ కూడా నమోదు కాని సందర్భం ఇదే మొదటిసారి అవుతుంది. ఈ రికార్డును తప్పించుకోవాలంటే ఆఖరి ఇన్నింగ్స్‌లో కనీసం ఒక బ్యాట్స్‌మెన్ అయినా సెంచరీ చేయాల్సి ఉంటుంది.

**సంక్షిప్త స్కోర్లు..**

సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 489 ఆలౌట్

భారత్ తొలి ఇన్నింగ్స్ 201 ఆలౌట్

సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 260/5 డిక్లేర్డ్

భారత్ రెండో ఇన్నింగ్స్ 27/2





# టీ20 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం**

**మార్చి 8 వరకు కొనసాగింపు**

**బ్రాండ్ అంబాసిడర్‌గా రోహిత్ శర్మ**

భారత్, శ్రీలంక ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ వేదికలు ఖరారయ్యాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. అహ్మదాబాద్‌లో మార్చి 8న ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే మ్యాచ్ వేదికను మార్చే అవకాశం ఉంది. ఇందుకోసం భారత్‌లో ఐదు, శ్రీలంకలో మూడు వేదికలను ఎంపిక చేశారు. ఈ టీ20 ప్రపంచ కప్ బ్రాండ్ అంబాసిడర్?గా రోహిత్ శర్మను ఎంపిక చేసినట్ల జై షా తెలిపారు.



# స్మృతి మంధాన పెళ్లి వాయిదాపై రూమర్స్



స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల వివాహంలో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వీరి పెళ్లి వాయిదాపై అనేక రూమర్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ముందుగా అనుకున్నట్లు నవంబర్ 23న వీరి పెళ్లి మహారాష్ట్రలోకి సాంగ్లీలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రీవెడ్డింగ్ షూట్ లో స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ఫుల్ జోష్ గా డ్యాన్స్ లు చేశారు. ఒకరి మెడలో మరోకరు పూల మాలలు కూడా వేసుకున్నారు. మరికొన్ని గంటల్లో పెళ్లి వేడుక జరుగనుంది. ఇంతలో స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు స్మృతి మంధాన కుటుంబ సభ్యులు ప్రకటించారు. మరుసటి రోజు పలాష్ ముచ్చల్ అస్వస్థతకు గురయ్యి వెంటనే కోలుకున్నాడు. ఆ తర్వాత స్మృతి మంధాన తన ఇన్ స్టాలోని వెడ్డింగ్, నిశ్చితార్థంకు సంబంధించిన అన్నిఫోటోలు, వీడియోలను డిలీట్ చేసింది. ఈ క్రమంలో అసలు వీరి మధ్య ఏంజరుగుతుందో అని నెట్టింట అనేక రూమర్స్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. స్మృతి మంధానను.. పలాష్ చీటింగ్ కూడా చేశాడని వార్తలు తెరమీదకు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలాశ్ ముచ్చల్ సోదరి, సింగర్ పలాక్ ముచ్చల్ తన ఇన్ స్టా వేదికగా వివరణ ఇచ్చారు.స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ మంధాన అనారోగ్యానికి గురవడంతో ప్రస్తుతానికి స్మృతి, పలాశ్ ల వివాహం నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం రెండు కుటుంబాలుకూడా ఒత్తిడిలో ఉన్నాయని.. ఈ సున్నితమైన పరిస్థితిలో ఇరు కుటుంబాల గోప్యతను గౌరవించాలంటూ, తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కరం అవుతాయని ఇన్ స్టాలో పోస్టు పెట్టారు. మరోవైపు వీరి పెళ్లిపై ప్రస్తుతం బిగ్ సస్పెన్స్ నెలకొంది. మొత్తంగా స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల ఎపిసోడ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మారింది.

# టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌పై రవిశాస్త్రి ఫైర్

భారత్, సౌతాఫ్రికా మధ్య గౌహతిలో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌పై మాజీ కోచ్, మాజీ కెప్టెన్ రవిశాస్త్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు బ్యాటింగ్ ప్రదర్శన పేలవంగా ఉండటంతో, టీమ్ మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని శాస్త్రి తప్పుపట్టారు. 489 పరుగుల సౌతాఫ్రికా స్కోరుకు సమాధానంగా భారత్ కేవలం 201 పరుగులకే ఆలౌట్ అయింది. స్టార్ నెట్‌వర్క్‌లో కామెంటరీ ఇస్తున్న రవిశాస్త్రి, భారత జట్టు నిర్ణయాలను ఏ మాత్రం సమర్థించలేదు. “అసలు అర్థం లేదు. ఆ ఆలోచనా విధానం ఏంటో నాకు అర్థం కావడం లేదు” అని ఆయన టీమిండియా పై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌ను తరచూ మార్చడాన్ని ఆయన ప్రశ్నించారు. తొలి టెస్టులో వాషింగ్టన్ సుందర్‌ను నంబర్ 3 స్థానంలో పంపి, రెండో టెస్టులో సాయి సుదర్శన్‌ను నంబర్ 3లో ఉంచి, సుందర్‌ను ఏకంగా నంబర్ 8కి దించడం సరికాదన్నారు. “సుందర్ నంబర్ 8 బ్యాటర్ కాదు, అతను అంతకంటే మెరుగైన ఆటగాడు. ఈ సిరీస్‌ను వెనక్కి తిరిగి చూసుకుంటే, కొన్ని సెలెక్షన్ నిర్ణయాలు ఏ ఉద్దేశంతో తీసుకున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు” అని శాస్త్రి విమర్శించారు. గతంలో కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు నలుగురు స్పిన్నర్లను ఆడించి, వారిలో ఒక స్పిన్నర్‌కు కేవలం ఒకే ఓవర్ ఇవ్వడాన్ని కూడా శాస్త్రి గుర్తు చేశారు. “అక్కడ నలుగురు స్పిన్నర్లకు బదులు ఒక స్పెషలిస్ట్ బ్యాటర్‌ను ఆడిస్తే బాగుండేది. అలాగే ఇక్కడ సాయి సుదర్శన్ వచ్చాడు కాబట్టి వాషింగ్టన్ సుందర్‌ను నంబర్ 8లో కాకుండా కనీసం నంబర్ 4లో అయినా ఆడించాల్సింది” అని ఆయన సూచించారు. భారత జట్టు బ్యాటింగ్ వైఫల్యం తర్వాత, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ భాగస్వామ్యం కారణంగానే భారత్ కనీసం 200 పరుగుల మార్కును దాటగలిగింది. సుందర్ 92 బంతుల్లో 48 పరుగులు చేయగా, కుల్దీప్ 134 బంతుల్లో 19 పరుగులు చేసి వికెట్ పడకుండా పోరాడాడు. అయినప్పటికీ సౌతాఫ్రికా 288 పరుగుల భారీ ఆధిక్యాన్ని తీసుకోవడాన్ని ఆపలేకపోయారు. సౌతాఫ్రికా తరఫున మార్కో జన్సెన్ 6/48తో, సైమన్ హార్మర్ 3/64తో భారత బ్యాటింగ్ పతనానికి కారణమయ్యారు.





# రోహిత్, కోహ్లి 2027 వరల్డ్ కప్ ఆడాలి

**సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్**

ఇండియా సీనియర్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చ జరుగుతోంది. 2027 వన్డే వరల్డ్‌కప్ నాటికి వీరిద్దరూ జట్టులో ఉంటారా లేక మేనేజ్‌మెంట్ తప్పిస్తుందా? అనే సందేహాలు అందరిలోనూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రోహిత్, కోహ్లి ఇద్దరూ 2027 వరల్డ్ కప్ ఆడాలని, వారి అవసరం టీమ్ఇండియాకు చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు సచిన్, ధోనీ పేర్లను ప్రస్తావించారు. రోహిత్, కోహ్లికు ఉన్న అనుభవం, మానసిక దృఢత్వం వెలకట్టలేనివని జాంటీ అన్నారు. “వరల్డ్?కప్ లాంటి మెగా టోర్నీల్లో కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు, ఒత్తిడిని తట్టుకునే మానసిక శక్తి కావాలి. అది వీరిద్దరి దగ్గర పుష్కలంగా ఉంది. అందుకే 2027 వరల్డ్ కప్‌లో వీరు ఆడాలని నేను కోరుకుంటున్నాను” అని రోడ్స్ చెప్పుకొచ్చారు. యువ ఆటగాళ్లు ఎంతమంది ఉన్నా, ఇటువంటి భారీ ఈవెంట్లలో సీనియర్ల పాత్రే కీలకమని ఆయన విశ్లేషించారు.రిటైర్మెంట్ ఎప్పుడు తీసుకోవాలి అనే ప్రశ్నపై స్పందిస్తూ రోడ్స్ ఆసక్తికరమైన ఉదాహరణలు ఇచ్చారు. “గతంలో సచిన్ తెందూల్కర్, ఎంఎస్ ధోనీ విషయంలోనూ ఇలాంటి ప్రశ్నలే వచ్చాయి. ఎప్పుడు రిటైర్ అవ్వాలి? ఎప్పుడు ఆడాలి? అనేది పూర్తిగా వాళ్ల ఇష్టం. వాళు పరుగులు చేస్తున్నంత కాలం, ఫిట్‌గా ఉన్నంత కాలం వాళ్లను జట్టులో సెలెక్ట్ చేయాల్సిందే. అనుభవం అనేది మార్కెట్లో దొరికే వస్తువు కాదు” అని రోడ్స్ గట్టిగా సమాధానం ఇచ్చారు. రోహిత్, కోహ్లి ఇంకా పరుగులు సాధిస్తున్నారని, వారిని పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇక రోహిత్, కోహ్లి కెరీర్ విషయానికి వస్తే, 2025 మే నెలలో వీరిద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ప్రతిష్టాత్మక ‘ఆండర్సన్ తెందూల్కర్ ట్రోఫీ 2025’కి ముందే వీరు సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో మాత్రమే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వన్డేలపైనే పూర్తిగా దృష్టి సారించి, 2027 వరల్డ్ కప్ ఆడాలనే కసి వీరిలో కనిపిస్తోంది.మరోవైపు, టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించింది. రోహిత్ ఇప్పుడు ఒక బ్యాటర్‌గా మాత్రమే జట్టులో కొనసాగుతున్నారు. కెప్టెన్సీ భారం లేకపోవడంతో రోహిత్ మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తాడని, ఇది 2027 వరల్డ్ కప్ మిషన్‌కు ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి జాంటీ రోడ్స్ వ్యాఖ్యలు రోహిత్, కోహ్లి అభిమానుల్లో కొత్త జోష్ నింపాయి. మరి విరాట్, రోహిత్ ఫ్యూచర్‌పై మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.



# 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.



# వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్?


వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

## కొట్టిపడేసిన హీరో రామ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.



# 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ప్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ప్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలిజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

# రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

## మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం

ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4వి లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100వి లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు.

ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**